పాపన్న జీవితం భావితరాలకు ఆదర్శం

గీత కార్మికుడికి కాటమయ్య రక్షణ కిట్లు అందిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ రిజ్వాన్ బాషా

లింగాలఘనపురం, న్యూస్‌టుడే: రాజ్యాధికారం సాధించడానికి సర్వాయి పాపన్న చేసిన పోరాటం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం లింగాలఘనపురంలో గీత కార్మికులు ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అగ్రకులాల వారు పాపన్న పోరాటాన్ని బాహ్య ప్రపంచానికి తెలియకుండా చేశారని, బడుగు బలహీన వర్గాలలో చైతన్యం వచ్చి కొమురం భీం, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, సర్వాయి పాపన్నను గౌరవించుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గానికి 100 చొప్పున కాటమయ్య రక్షణ కిట్లు అందిస్తున్నట్లు చెప్పారు. రెండేళ్లలో ప్రతి గీత కార్మికుడికి కాటమయ్య రక్షణ కిట్లు అందించే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ద్వారా సాంకేతిక శిక్షణ అందించి కుల వృత్తులను అభివృద్ధి చేస్తున్నామని, రాష్ట్రంలోని 25 వేల పాఠశాలల్లో రూ.1100 కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు పోరాట యోధులను, అమరులను విస్మరించాయన్నారు. ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ.. ఈ మట్టిలో ప్రశ్నించే తత్వం, తిరుగుబాటు చేసే గుణం, అవసరమైతే ప్రభుత్వాలను, రాజులను కూల్చే దమ్ము ధైర్యం ఉందన్నారు. సమావేశంలో పాలనాధికారి రిజ్వాన్ బాషా, డీసీపీ రాజమహేంద్రనాయక్, ఆర్డీవో కొమురయ్య, కమిటీ సభ్యులు గుర్రం బాల రాజు, ఉపేందర్, బోయిని రాజు, తీగల సిద్దులు, ఆంజనేయులు, ఎడ్ల రాజు, గణపతి, నాయకులు మల్లారెడ్డి, వంశీధర్‌రెడ్డి, ఉప్పలయ్య, వెంకటమల్లయ్య పాల్గొన్నారు.

మత్తులో 'ముంచుతా'..

నేను గంజాయిని.. సమాజాన్ని పీడిస్తున్న మహమ్మారిని.. ఒకప్పుడు పెద్ద నగరాల్లో.. పట్టణాల్లో నా ఉనికి ఉండేది.. ఇప్పుడు పల్లెలకూ పాకాను.. పిల్లలు, యువకులే కాదు.. అమ్మాయిలూ నాకు దాసోహం అవుతున్నారు. ఇదే అదనుగా వారిని బానిసలుగా మార్చేస్తున్నాను. నా 'మత్తు'లో ముంచి.. విలువైన జీవితాలను చిత్తు చేస్తున్నాను.. అనారోగ్యం బారినపడి.. జైలుపాలైన వారి సంబంధీకులు నిత్యం క్షోభ అనుభవిస్తున్నారు. ఇంతకూ నాలో ఏం ఉంటుందని అనుకుంటున్నారా..? మత్తును కలిగించే టెట్రా హైడ్రోకన్నాబినాల్ (టీహెచ్‌సీ) అనే రసాయన ప్రభావమే కారణం.. మైకంలో ముంచి.. విచక్షణ కోల్పోయేలా చేస్తాను.

నాకెన్నో రూపాలు : అక్రమార్కులు నన్ను అంగట్లో పెట్టి జేబులు నింపుకొంటున్నారు.. ఎండిన ఆకు రూపంలో విక్రయిస్తే పట్టుబడతామని నాకు యాష్ ఆయిల్, చాక్లెట్ల రూపాన్ని తీసుకొచ్చారు. నాకు భిన్నరూపాలు, మార్గాలు ఉండటంతో పోలీసులూ ఏం చేయలేకపోతున్నారు. ఆంధ్రా- ఒడిశా సరిహద్దు నుంచి భద్రాచలం మీదుగా ఉమ్మడి వరంగల్‌లో ప్రవేశిస్తున్నా.. మరి నన్ను తరిమికొడతారా..? దాసోహం అవుతారా..? అనేది మీ చేతుల్లోనే ఉంది.



జీవితాలు కూల్చుతా!

ఇలాంటి దారుణాలెన్నో..!

ఈనాడు, మహబూబాబాద్ -న్యూస్‌టుడే, వరంగల్ క్రైం, కాటారం (భూపాలపల్లి జిల్లా)

- భూపాలపల్లి జిల్లా మహాముత్తారంలో ఇద్దరు యువకులు గంజాయికి బానిసై నేరాలు చేసేందుకు అలవాటుపడ్డారు. మత్తులో పలువురిపై దాడి చేయడంతో జైలు పాలయ్యారు. కుటుంబ సభ్యులు కోర్టుల చుట్టూ తిరిగి ఆర్థికంగా నష్టపోయారు.
- ఇదే మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువకుడు గంజాయికి బానిసై మానసిక పరిస్థితి బాగోలేక పిచ్చిగా ప్రవర్తించేవాడు. కుటుంబ సభ్యులు మానసిక వైద్య నిపుణుడి వద్ద చికిత్స అందించారు. రూ.వేలల్లో ఖర్చయింది.
- భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని పేద కుటుంబానికి చెందిన కుమారుడు ఎదిగి ఆసరాగా ఉంటాడనుకుంటే గంజాయికి బానిసై.. రవాణా చేస్తుండగా.. ఇటీవల పోలీసులకు చిక్కి జైలుపాలయ్యాడు. కుటుంబం మానసిక క్షోభ అనుభవిస్తోంది.

గంజాయి మానవ శరీరంలోని వివిధ అవయవాలపై ప్రభావం చూపుతుందని భూపాలపల్లి వైద్య కళాశాల సూపరింటెండెంట్, ప్రొఫెసర్ డాక్టర్ కోడూరు నవీన్‌కుమార్ వివరించారు..

ప్రభావం ఇలా..



- **మెదడు :** తరచూ ఎక్కువ మోతాడులో తీసుకుంటే నాడీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటుంది. పిచ్చిపిచ్చిగా ప్రవరిస్తుంటారు. తెలియని ఆతృత, భయం కలిగి ఉంటారు. ఇంద్రియాలు ఆధీనంలో ఉండవు.
- **దృష్టిలోపం :** అతిగా తీసుకోవడంతో కళ్లు ఎర్రగా కనిపిస్తాయి. దృష్టి లోపానికి గురయ్యే ప్రమాదం ఉంది.
- **గుండె :** హృదయ స్పందన రేటు, రక్త పోటు పెరుగుతుంది. గుండెపోటు వచ్చే ప్రమాదం ఎక్కువ.
- **ఊపిరితిత్తులు :** ఊపిరితిత్తులు దెబ్బతింటాయి. శ్వాసకోశ సమస్యలు ఎదురవుతాయి. ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంటుంది.

2024(ఇప్పటివరకు)లో పట్టుకున్న గంజాయి వివరాలు

వరంగల్ కమిషనరేట్	850.000	2,75,00,000	101
మహబూబాబాద్	485.198	1,21,43,325	20
భూపాలపల్లి	25.000	6,25,000	25
ములుగు	38.473	9,58,317	11

● పోలీస్ విభాగం ● పట్టుకున్న గంజాయి(కిలోల్లో) ● విలువ(రూ.లక్షల్లో) ● నమోదుచేసిన కేసులు

క్వింటాళ్లలో రాక..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలీసులు 2023లో రూ.4.14 కోట్ల విలువచేసే 20 క్వింటాళ్ల గంజాయి పట్టుకొని 103 కేసులు నమోదు చేశారు. ఈ ఏడాది జనవరి నుంచి రూ.4.12 కోట్ల విలువైన 13 క్వింటాళ్ల గంజాయి స్వాధీనం చేసుకొని 157 కేసులు నమోదు చేశారు. అత్యధికంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్, మహబూబాబాద్ జిల్లాలోనే పట్టుబడింది.

నిరంతరం నిఘా..

- అంబర్ కిశోర్ ఝా, సీపీ, వరంగల్

గంజాయి రవాణా, సేవించడంపై పోలీసుల ప్రత్యేక నిఘా ఉంది. టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసులతో ప్రత్యేక టీం ఏర్పాటు చేశాం. నిందితులకు శిక్షలు పడేలా సాక్ష్యాలను సేకరిస్తున్నాం. పదేపదే గంజాయి రవాణాకు పాల్పడే వారిపై పీడీ యాక్టులను నమోదు చేస్తున్నాం.

మూగజీవాలకు సేవలు..

వేతనాలందక అవస్థలు!



పశువులకు వైద్య చికిత్సలు అందిస్తున్న అంబులెన్స్ సిబ్బంది

జిల్లాలో సంచార పశు వైద్య అంబులెన్స్‌లు : 03
పని చేస్తున్న ఉద్యోగులు: 15
నెలకు సగటున వస్తున్న కేసులు : 350
చికిత్స అందించే పశువులు : 500

జనగామ టౌన్, న్యూస్‌టుడే: జీవీకే ఈఎంఆర్ఐ సంస్థ ఆధ్వర్యంలో అత్యవసర వైద్య సేవలకు ప్రభుత్వం 108, గర్భిణులు, బాలింతలకు 102 లతో పాటు పశువైద్య సేవలకు కూడా 1962 తో సంచార పశువైద్య సేవల అంబులెన్స్‌లను ఏర్పాటు చేసి సేవలందిస్తోంది. పశువులు, గొర్రెలు, మేకల వంటి మూగ జీవాలకు సేవలందిస్తున్న 1962 అంబులెన్స్‌లోని వైద్యుడు, ఇతర సహాయ సిబ్బందికి వేతనాలు రాకపోవడంతో వారి కుటుంబాలు ఆర్థిక కష్టాల్లో కూరుకుపోతున్నాయి.

ఆరు నెలలుగా ఇబ్బందులు..

జిల్లా పరిధిలోని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాలకు ఒక్కో అంబులెన్స్ చొప్పున మొత్తం మూడు సంచార పశువైద్య సేవల వాహనాలున్నాయి. నియోజకవర్గ కేంద్రంగా అందుబాటులో ఉంటూ మండలాలు, గ్రామాల్లోని పశువులు, మేకలు, గొర్రెలకు అత్యవసర వైద్య సేవలందిస్తున్నాయి. ఒక్కో వాహనంలో ఒక వైద్యుడు, పారావిట్, హెల్పర్, డ్రైవర్ విధులు నిర్వహిస్తారు. అత్యవసర సేవలైన కాన్పులు, కుట్లు వేయడం, శస్త్ర చికిత్సలు చేయడం, చిన్న చిన్న దెబ్బలకు ప్రథమ చికిత్సలు చేస్తుంటారు. ఒక్కో నియోజకవర్గంలోని 90 గ్రామాలకు పైగా అత్యవసర సంచార సేవలందిస్తున్న అంబులెన్స్‌లోని వైద్యుడు, సిబ్బందికి ఆరు నెలలుగా వేతనాలు రాకపోవడంతో వారు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. వెంటనే ప్రభుత్వం, జీవీకే ఈఎంఆర్ఐ సంస్థ స్పందించి తమకు వేతనాలు అందించాలని పని చేస్తున్న సిబ్బంది కోరుతున్నారు.

జీతాలు రాక అష్టకష్టాలు..

- పి.అఖిల్, పారావిట్, జనగామ అంబులెన్స్

పశువులు, మేకలు, గొర్రెలకు అత్యవసర సేవలందిస్తున్న మాకు గత ఆరు నెలలుగా జీతాలు రాక ఏం చేయాలో తెలియడం లేదు. కుటుంబాలు గడవడం కష్టంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ వేతనాలు చెల్లించాలి.

మనోవేదనకు గురవుతున్నాం..

- జి.రమేష్‌బాబు, డ్రైవర్, జనగామ

పని చేసే వాహనాల డ్రైవర్లకు నెలకు రూ.8వేలు ఇస్తున్నారు. తక్కువ జీతం ఇస్తున్నా, ప్రస్తుతం అవి కూడా రావడం లేదు. కుటుంబాలు గడవని పరిస్థితి నెలకొంది. తీవ్ర మనోవేదనకు గురవుతున్నాం. మంజూరయ్యేలా చొరవ తీసుకోవాలి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం..

- ఎం.శ్రీనివాస్, 108 ప్రోగ్రాం జిల్లా మేనేజర్

సంచార పశువైద్య సేవల అంబులెన్స్‌లో ఉద్యోగులకు వేతనాలు రాని విషయమై ఇప్పటికే రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులకు వివరించాం. వారి దృష్టిలో ఉంది. మంజూరు కాగానే అందజేస్తాం.

జనగామ పాతబీటు బజారు మహిళలు..

పాట షూటింగ్‌కు తరలివచ్చిన జ్యోతినగర్ మహిళలు

'బతుకమ్మ'కుంటకు పండగ కళ

ఈ చిత్రాలు చూస్తే అప్పుడే బతుకమ్మ పండగ వచ్చిందేమిటని ఆశ్చర్యం, సందేహం కలుగుతోంది కదూ.. కానీ పండగ విశిష్టతను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేసేందుకు మహిళలు రీల్స్, పాట చిత్రీకరణ నిర్వహించారు. ఆదివారం జనగామలోని పాతబీటు బజారుకు చెందిన మహిళలు బతుకమ్మకుంటలో ఆడిపాడి పండగ కళ తెచ్చారు. అలాగే ఓబుల్‌కేశవాపూర్ ఉపాధ్యాయుడు రవీందర్ రాసిన పాటను చిత్రీకరించి, యూట్యూబ్‌లో పెట్టేందుకు జ్యోతినగర్ మహిళలు ఆడిపాడారు.

– జనగామ, న్యూస్‌టుడే

సంపులో నీటి ఆవిర్లు

పరిశోధనలో పాల్గొన్న చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డి, ఆసక్తిగా తిలకిస్తున్న గ్రామస్థులు

ఓ వ్యక్తి తన ఇంటి వద్ద తవ్వుకున్న సంపులో నీరు వేడెక్కి ఆవిర్లు అలుముకున్న ఘటన రఘునాథపల్లి మండలం నిడిగొండలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఆ గ్రామంలోని జైపాల్‌రెడ్డి అనే వ్యక్తి తన ఇంటి అవసరాల కోసం సంపు ఏర్పాటు చేసుకున్నాడు. నెల రోజులుగా కుటుంబసభ్యులు స్థానికంగా లేరు. ఇంటికి చేరుకున్న వారు సంపులోని నీటిని తోడేందుకు ప్రయత్నించారు. పైకప్పు తీయగానే ఒక్కసారిగా వేడి ఆవిర్లు పైకి ఉబికి వచ్చాయి. నీటిలో చేయి పెట్టడంతో వేడికి చేతులు కాలాయి. దీంతో స్థానికులు జనగామకు చెందిన చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డికి సమాచారం ఇచ్చారు. సంపు పైకప్పు తీశాక సాయంత్రం వరకు వేచిచూసినా నీరు చల్లబడకపోవడాన్ని గుర్తించారు. ఆయన మాట్లాడుతూ సంపు కింద వేల ఏళ్ల కిందట శిలాజాలు ఉండి మిథైన్, కార్బన్ రసాయనాలు వెలువడడం వంటి కారణాలతో నీరు వేడెక్కే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. మిషన్ భగీరథ డీఈ కరుణ్‌కుమార్‌ను వివరణ కోరగా సంపులో బ్లీచింగ్ పౌడర్ చల్లి, నీటిని నిల్వ చేసినా నీరు వేడెక్కే అవకాశాలున్నాయని చెప్పారు.

– న్యూస్‌టుడే, రఘునాథపల్లి

పార్టీ పరువుకు భంగం కలిగిస్తే సహించం..

డీసీసీ కార్యాలయంలో సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

జనగామ, న్యూస్‌టుడే: జనగామ నియోజకవర్గంలో ప్రజా సమస్యలు పక్కకు పోయి.. అధికార కాంగ్రెస్ పార్టీ గ్రూపు తగాదాల పరంపర కొనసాగుతోంది. డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వైఖరిపై సీనియర్ నాయకులు వై.సుధాకర్, వేమళ్ల సత్యనారాయణరెడ్డి, కంచరాములు శనివారం మీడియా సమావేశంలో మండిపడ్డారు. దీనికి ప్రతిగా డీసీసీ కార్యాలయంలో ఆదివారం కొమ్మూరి అనుకూల వర్గ నాయకులు, బీసీ నాయకులు మరో సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీ పరువు తీసేలా వారు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. పార్టీ జిల్లా నాయకులు బనుక శివరాజ్‌యాదవ్, బడికె ఇందిర, మేడ శ్రీనివాస్‌లు మాట్లాడుతూ.. కంచరాములు నేరచరిత్ర గురించి అందరికీ తెలుసని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎర్రమల్ల సుధాకర్‌కు పదవులు ఇచ్చిన పాపాల కుటుంబానికి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. సమావేశంలో వివిధ మండలాలు, పట్టణ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

(c) eenadu

నల్ల సూరీలు.. కండల వీరులు!

ఓ వైపు దేశానికి వెలుగు అందించేందుకు రక్తాన్ని చెమటగా మార్చి.. బొగ్గు గనుల్లో పని చేస్తూనే.. మరోవైపు క్రీడలపై ఆసక్తితో జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు ఈ నల్ల సూరీలు.. రాష్ట్ర స్థాయిలో ఇటీవల కొత్తగూడెంలో నిర్వహించిన పోటీల్లో మొదటి స్థానంలో నిలిచారు. జాతీయ స్థాయిలో కోల్ ఇండియా పోటీలకు భూపాలపల్లి సింగరేణి డివిజన్ నుంచి ఎనిమిది మంది ఎంపిక వడం విశేషం.. ఒడిశాలోని ఎంసీఎల్ కంపెనీ ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు పోటీలు నిర్వహించారు. ఇందులో రెండు బంగారు, మూడు రజత, ఒక కాంస్య పతకం సాధించారు. ప్రతిభ చూపిన క్రీడాకారులు, సింగరేణి క్రీడల సూపర్‌వైజర్ పర్శ శ్రీనివాస్‌ను భూపాలపల్లి ఏరియా సింగరేణి జీఎం హబీబ్ హుస్సేన్, అధికార ప్రతినిధి కె.మారుతి అభినందించారు.

–న్యూస్‌టుడే, భూపాలపల్లి



కోల్ ఇండియా పోటీల్లో పాల్గొన్న వివిధ రాష్ట్రాల క్రీడాకారులు

జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఆరు పతకాలు

బంగారు పతకం సాధించా..

- సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, కేటీకే 6వ గని కోల్ కట్టర్

సింగరేణి సంస్థలో 2015లో ఉద్యోగంలో చేరాను.. ప్రస్తుతం భూపాలపల్లి డివిజన్‌లోని కేటీకే 6వ గనిలో కోల్‌కట్టర్‌గా విధులు నిర్వహిస్తున్నా.. నిత్యం క్రికెట్ ఆడటం, వాకింగ్ చేయడం అల వాటు. ఈ క్రమంలోనే సింగరేణి జిమ్ కోచ్ సమ్మయ్య, క్రీడల సూప ర్‌వైజర్ శ్రీనివాస్ సలహాలతో బాడీ బిల్డింగ్ క్రీడ ఎంచుకుని నిత్యం సాధన చేశాను. 2017లో మొద టిసారి కోల్ ఇండియా పోటీల్లో పాల్గొని బంగారు, రజత పత కాలు సాధించాను. 2019లో మిస్టర్ సింగరేణి, 2022లో మిస్టర్ తెలంగాణ ప్రత్యేక అవార్డులు పొందాను. ఇటీవల ఒడిశాలో జరి గిన కోల్ ఇండియా పోటీల్లో బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్‌లో బంగారు పతకాలు సాధించాను..

కంపెనీ స్థాయిలో ప్రథమం..

- శ్రీలేఖ్య, కేటీకే 5వ గని బదిలీ వర్కర్

కేటీకే 5వ గనిలో బదిలీ వర్కర్‌గా విధులు నిర్వ ర్తిస్తున్నాను.. ఈ ఏడాదిలోనే వారసత్వ ఉద్యోగంలో చేరాను. చిన్నవయసు నుంచే ఆటలంటే ఎంతో ఇష్టం. ఇంటర్, డిగ్రీ చదువుతున్న సమయంలో సింగ రేణి ఆధ్వర్యంలో పోలీసు కానిస్టేబుల్, ఎస్సై ఉద్యో గాల కోసం నిర్వహించిన ఉచిత శిక్షణకు హాజర య్యాను. పరుగు పందెం పోటీల్లో పట్టు సాధించడమే కాకుండా పవర్ లిఫ్టింగ్ క్రీడపై ఆసక్తి పెంచుకున్నా.. ఇటీవల కొత్తగూడెంలో జరిగిన కంపెనీ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచాను. జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో 52 కిలోల విభాగంలో రజత పతకం సాధించాను..

సింగరేణి 'స్ట్రాంగ్ ఉమెన్'

- పి.శ్వేత, స్టాఫ్ నర్సు, భూపాలపల్లి ఏరియా ఆసుపత్రి

2022లో భూపాలపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో స్టాఫ్‌నర్సుగా చేరాను. మహిళా విభాగంలో సింగరేణిలో మొదటిసారి పవర్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహిస్తుండ టంతో సాధన మొదలుపెట్టాను. 2022లో శ్రీరాంపూర్ ఏరియాలో నిర్వహించిన పోటీల్లో 73 కిలోల విభాగంలో మొదటి స్థానంలో నిలిచాను. సింగరేణిలో 'స్ట్రాంగ్ ఉమెన్ టైటిల్' సాధించాను.. కోల్ ఇండియా జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్‌లో 69 కిలోల విభాగంలో రజత పతకం సాధించాను.

కోచ్‌గా క్రీడాకారులను తయారుచేస్తా..

- పుట్ట ప్రకాష్, రెస్క్యూ బ్రిగేడియర్, ఈపీ ఆపరేటర్

2016లో సింగరే ణిలో ఉద్యోగంలో చేరాను.. ప్రస్తుతం రెస్క్యూ బ్రిగేడి యర్, ఈపీ ఆపరేట ర్‌గా విధులు నిర్వ హిస్తున్నా.. 2017లో నిర్వహించిన కోల్ ఇండియా పోటీల్లో బాడి బిల్డింగ్‌లో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నా.. వరసగా 2019 నుంచి 2023 వరకు కోల్ ఇండియా పోటీల్లో పాల్గొంటూ రజత పత కాలు సాధించాను. ఈ సారి పోటీల్లో పతకం చేజా రింది.. భవిష్యత్తులో అధికారులు సహకరిస్తే కోచ్‌గా విధులు నిర్వహిస్తా.

పట్టుదలతో రజత పతకం...

- మీర్జా యాసిన్ బేగ్, కేటీకే 1వ గని అండర్ మేనేజర్

2016లో సింగరేణిలో ఉద్యోగంలో చేరాను. కేటీకే 1వ గనిలో సీని యర్ అండర్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తు న్నాను. మొదటి నుంచి క్రీడలంటే ఇష్టం. పవర్ లిఫ్టింగ్ ఎంచుకుని నిత్యం జిమ్‌కు వెళ్లి సాధన చేస్తు న్నాను. రెండేళ్లుగా కంపెనీ స్థాయిలో పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొంటూ ప్రతిభ చాటుతున్నా.. 2023లో ఇదే పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచాను. మరింత పట్టుదలతో సాధన చేస్తూ, 120 ప్లేస్ కేటగిరీలో పాల్గొని కోల్ ఇండియా పోటీలకు ఎంపికయ్యాను. రజత పతకం సాధించాను.

13 ఏళ్లుగా రాణిస్తూ..

- బానోతు రమేష్, కేటీకే 6వ గని ట్రామర్

బెల్లంపల్లి డివిజ న్‌లో 2006లో సింగ రేణిలో ఉద్యోగంలో చేరాను. 2008లో భూపాలపల్లి డివిజ న్‌కు బదిలీపై వచ్చాను. ప్రస్తుతం కేటీకే 6వ గనిలో ట్రామర్‌గా విధులు నిర్వహిస్తున్నా.. 2011 నుంచి 2016 వరకు నిర్వహించిన కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్నా.. ఈ క్రమంలోనే 2016లో 800 మీటర్ల పరుగు పందెం పోటీల్లో రజత పతకం సాధించా.. 2019లోనూ వెయిట్ లిఫ్టింగ్‌లో పాల్గొని మరోసారి రజత పతకం కైవసం చేసుకున్నా.. ఈ సారి కోల్ ఇండియా పోటీలకు ఎంపికయ్యాను.

పారాహుషార్!

న్యూస్‌టుడే, వరంగల్‌క్రైం(వర్ధన్నపేట)

బతుకమ్మ, దసరా పండగల వేళ సైబర్ నేరగాళ్లు ఆఫర్ల ఎర వేసే ప్రమాదం ఉంది. సామాజిక మాధ్యమాల్లో తక్కువ ధరకే చరవాణులు, దుస్తులు, చేతి గడి యారాలు అంటూ ఆకట్టుకునేలా ప్రక టనలు ఇస్తారు. ఆశపడి.. లింక్ క్లిక్ చేస్తే అంతే సంగతులు. ఇదంతా మోసం అని తెలుసుకునే లోపు ఖాతాలోని నగదు మాయమవుతుంది.

అత్యాశకు పోతే అంతే సంగతులు..

ప్రముఖ కంపెనీలకు చెందిన లోగోలను అచ్చం వాటి మాదిరి గానే తయారు చేసి ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్ లాంటి సామాజిక మాధ్యమాల్లో లింక్‌లు పంపిస్తున్నారు. వాటి గురించి తెలియకుండానే అనేక మంది వాటిని ఇతరులకు పంపిస్తుం టారు. మార్కెట్ ధర కంటే 50శాతం నుంచి 75శాతం వరకు తగ్గింపు ధరలకు ఇస్తా మంటూ.. వల వేస్తారు.

● ఉదాహరణకు ఇన్‌స్టాగ్రామ్ చూస్తుండగా.. అకస్మాత్తుగా ఒక ప్రకటన కనిపిస్తుంది. అందులో రూ.1500కే ఐఫోన్ అంటూ.. కింద టైం నడుస్తూ ఉంటోంది. మరికొద్ది సేపట్లో ఈ ఆఫర్ ముగుస్తుందని రాసి ఉండటంతో.. మనం ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వరు. ఇంతలో లింకు తెరిచి.. యూపీఐ లేదా బ్యాంకు ఖాతా వివరాలు నమోదు చేస్తే.. అంతే సంగతులు. మనం తేరుకునేలోపే ఖాతా ఖాళీ అవుతుంది.

● గతేడాది వరంగల్‌కు చెందిన ప్రైవేటు ఉపాధ్యాయుడు వాట్సప్ ద్వారా వచ్చిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నాడు. తెరిచి చూడగా తక్కువ ధరకు ద్విచక్ర వాహనం విక్రయిస్తామని చెప్పి వాహన చిత్రాన్ని పెట్టాడు. మార్కెట్ దీని ధర రూ.75 వేలు ఉంటుంది. డబ్బులు అవసరం ఉందని కేవలం రూ.25 వేలకు ఇస్తానని చెప్పాడు. దీంతో ఉద్యోగి ఆన్‌లైన్ ద్వారా రూ.25 వేలు పంపిం చాడు. రెండురోజుల తర్వాత అడిగితే మరో రూ.10 వేలు పంపిం చాలని కోరాడు. అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తర్వాత చరవాణి స్విచ్ ఆఫ్ చేశాడు.

● హనుమకొండ జిల్లాకు చెందిన ప్రైవేటు ఉద్యోగినికి అలంకరణ వస్తువులు తక్కువ ధరకు ఇస్తామని చెప్పి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సందేశం పంపించారు. తక్కువ ధరకు వస్తున్నాయని రూ.10 వేల విలువైనవి ఆర్డర్ చేశారు. తర్వాత చరవాణికి ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వచ్చింది. కొద్దిరోజుల తర్వాత పార్సిల్ వచ్చింది. తెరిచి చూడగా నాసిరకమైన వస్తువులు ఉన్నాయి.

పండగ వేళ

● ఆఫర్ల విషయంలో అప్రమత్తత అవసరం

సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసు అధికారి

ధర తక్కువంటే ఆలోచించాల్సిందే..

సైబర్ మోసగాళ్లు భారీ డిస్కౌంట్స్ ఇస్తా మని చెప్పి యాప్‌ల ద్వారా ప్రచారం చేస్తారు. మార్కెట్‌లో ఐఫోన్- 16 ధర రూ.1 లక్షకు పైగా ఉంటే దానిపై 75శాతం వరకు డిస్కౌంట్ ఇస్తా మని ప్రకటనలు ఇస్తారు. ఓ యాప్‌తో పాటు ఫోన్ చిత్రాన్ని అందుబాటులో ఉంచి డబ్బులు పంపించాలని సూచిస్తారు. తక్కువ ధరకు వస్తుందని యాప్ తెరిచి కొనుగోలు చేసేందుకు ప్రయ త్నిస్తే మోసపోవడం ఖాయం.

ఇలా చేస్తే సురక్షితం..

ఆన్‌లైన్‌లో వివిధ కంపెనీలకు చెందిన వస్తువులను కొనుగోలు చేయాలనుకుంటే గూగుల్ ప్లేస్టోర్, ఆపిల్ ఆప్ స్టోర్స్ నుంచి యాప్‌లు డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇందులో కంపెనీలకు చెందిన అసలైన యాప్‌లు ఉంటాయి.

వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో సైబర్ మోసాల వివరాలు (జనవరి 1 నుంచి సెప్టెంబరు 15 వరకు)

నమోదైన కేసులు	134
పోయిన డబ్బులు	7.85 కోట్లు
రికవరీ చేసిన నగదు	రూ. 95.25 లక్షలు

1930కి ఫిర్యాదు చేయాలి..

- సైబర్ విభాగం ఏసీపీ కె.విజయ్‌కుమార్

మార్కెట్ ధర కంటే చాలా తక్కువ ధరకు ఆన్‌లై న్‌లో వస్తువులు ఇస్తామంటే వాటిని ప్రజలు నమ్మొద్దు. సామా జిక మాధ్యమాల్లో లింక్‌ల ద్వారా వచ్చే యాప్‌లను ఎట్టి పరిస్థితుల్లో డౌన్‌లోడ్ చేసుకోవద్దు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబరుకు ఫిర్యాదు చేయాలి.

'ఎమ్మెల్యే మాటలు వక్రీకరించడం సరికాదు'

వర్ధన్నపేట, న్యూస్‌టుడే: వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఎమ్మార్పీఎస్, ఏ, బీ, సీ, డీ వర్గీకరణ విషయంలో మాట్లాడిన మాటలను వక్రీకరించడం సరికాదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

రుణయాప్‌ల వేధింపులతో యువకుడి ఆత్మహత్య

భీమదేవరపల్లి, న్యూస్‌టుడే: రుణం చెల్లించాలంటూ యాప్‌ల నిర్వా హకుల వేధింపులతో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన హను మకొండ జిల్లాలో చోటుచేసుకొంది. ఎస్‌ఐ సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. భీమదేవరపల్లి మండలం ములుకనూర్ గ్రామానికి చెందిన మాడు గుల అనిల్(29) డిగ్రీ వరకు చదువుకున్నారు. వివిధ యాప్‌లు, బ్యాంకుల ద్వారా సుమారు రూ.9 లక్షల వరకు అప్పులు చేసి, ఏడాది కిందట హనుమకొండలో మొబైల్ టిఫిన్ సెంటర్ ప్రారంభించారు. మొదట్లో వ్యాపారం బాగానే సాగినా తరవాత నష్టాలు రావడంతో

అనిల్ (పాత చిత్రం)

మానేశాడు. రెండు నెలల కిందట స్వగ్రా మంలోనే ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ ప్రారంభిం చారు. వ్యాపారం అంతంత మాత్రంగా ఉండటం, అప్పులకు వడ్డీలు పెరుగుతుం డటంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ య్యాయి. ఇటీవల యాప్ నిర్వాహకులు అప్పు చెల్లించాలని వేధిస్తుండటంతో ఈ నెల 28న రాత్రి ములుకనూర్ శైతు వేదిక వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలిం చగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. యువకుడి తల్లి వినోద ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు

లింగాలఘనపురం, న్యూస్‌టుడే : 'బలహీన వర్గాల రిజర్వేషన్లపై కోర్టు తీర్పు ఉంది.. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ప్రభుత్వం తప్పకుండా కులగణన చేపడుతుంది.. ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని' రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. లింగాలఘ నపురంలో కేజీకేఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య, జిల్లా పాల నాధికారి రిజ్వాన్‌బాషా షేక్‌తో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ కులగణనపై నిన్నమొన్న కూడా చర్చలు జరిగాయన్నారు. గతంలో మాదిరి బలహీన వర్గాలకు అన్యాయం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని చెప్పారు. జన గామ జిల్లాకు పేరు మార్పు నిర్ణయం ముఖ్యమంత్రి ఇప్పటికే చేశారన్నారు. శాసనసభ్యులం ముఖ్యమం త్రిని కలిసి జీవో వచ్చేలా చూస్తామన్నారు. దసరా

జనగామ జిల్లా లింగాలఘనపురంలో సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్

పండగ లోపు గీత కార్మికుల బీమా బకాయిలు చెల్లించే బాధ్యత తీసుకుంటున్నానని చెప్పారు. ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనకు కట్టు బడి ఉందన్నారు.

చెక్‌డ్యామ్‌కు కోత.. మరమ్మతులు సాగదీత!

వర్ధన్నపేట, న్యూస్‌టుడే: వర్ధన్న పేట, ఇల్లంద గ్రామాల మధ్య ఆకేరు వాగుపై ఉన్న చెక్‌డ్యామ్ గతేడాది వచ్చిన వరదలకు కోతకు గురైంది. అప్పటి నుంచి మరమ్మతులు చేయ డంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇటీ వల కురిసిన వర్షాలకు పైనుంచి వచ్చిన వరద వల్ల కోతకు గురైన ప్రాంతం మరింత పెరిగింది. దీంతో చెక్‌డ్యామ్‌లో చుక్కనీరు నిల్వ ఉండటం లేదు. కొన్నినెలల క్రితం చెక్‌డ్యామ్ మరమ్మతులు చేయడానికి రూ.30 లక్షల నిధుల కోసం నీటిపారు దల శాఖ అధికారులు ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు నివే దిక పంపించారు. ఇటీవల రాష్ట్రస్థాయి అధికారులు చెక్‌డ్యామ్‌ను పరిశీలించి ప్రతిపాదనల్లో పనులకు సవరణలు సూచించారు. తాగునీటితో పాటు సాగుకు ఉపయోగపడే నీరు వృథా పోతుండటంతో రైతులు, పట్టణ

కోతకు గురైన ప్రాంతం నుంచి దిగువకు వృథాగా పోతున్న నీరు

ప్రజలు ఆందోళన చెందుతున్నారు. స్థానికుల డిమాండ్ మేరకు జడ్పీ టీసీ మాజీ సభ్యుడు సారంగపాణి తాత్కాలిక మరమ్మతులు చేపట్టేం దుకు ముందుకువచ్చారు. ఈ పను లను ఇటీవల ఎమ్మెల్యే కేఆర్ నాగ రాజు పరిశీలించారు. కానీ! పనులు నెమ్మదిగా జరుగుతుండటంతో నీటి వృథా కొనసాగుతోంది.

చికెన్ ధరలు

(కిలో వెల రూపాయలలో)

వెన్‌కాబ్	
ఫాం:	115
రిటైల్:	137
డ్రెస్డ్:	199
స్కిన్‌లెస్:	226

ఈ మార్గం.. దుర్గంధభరితం

పున్నేలు, పంధిని శివారులో వరం గల్- ఖమ్మం ప్రధాన జాతీయ రహ దారి పక్కన ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలను వదిలివెళ్తున్నారు. కొందరు హోటళ్ల నిర్వాహకులు, తోపుడు బండ్లపై టిఫిన్ అమ్ముతున్న చిరు వ్యాపారులు మిగిలిన ఆహార పదార్థా లను, మాంసం వ్యాపారులు వ్యర్థాలను ఇక్కడే పారబోస్తున్నారు. వాటి నుంచి దుర్గంధం వస్తుండటంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

– న్యూస్‌టుడే, ఐనవోలు (హనుమకొండ)

నాలుగో లైను.. పనులు పరుగులు



ఒకప్పుడు రైలు పట్టాలు వేయా లంటే కార్మికులు నెలల తరపడి శ్రమించేవారు. ఇప్పుడు ఆధునిక యంత్రాలు రావడంతో పనులు పరు గులు పెడుతున్నాయి. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి రోడ్డు నుంచి కాజీ పేట ఎఫ్ క్యాబిన్ వరకు వేస్తున్న నాలుగో లైన్ పనులు చకచకా సాగ తున్నాయి. స్లీపర్లపై ముందుగానే పట్టాలు బిగించి, అత్యాధునిక క్రెయిన్-228ల సాయంతో తీసు కొచ్చి నిర్దేశిత స్థలంలో అమర్చుతున్నారు. ఎఫ్ క్యాబిన్ వద్ద ఆదివారం తీసిన చిత్రమిది.

– న్యూస్‌టుడే, కాజీపేట

దేవీ పూజకు వేళాయె..

వినాయక నవరాత్రి ఉత్సవాల సందడి ముగిసి, దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలకు రంగం సిద్ధమవుతోంది. దుర్గా అమ్మవారి విగ్ర హాలు పూజకు సిద్ధమయ్యాయి. జనగామలో విగ్రహ తయారీదారులు ఆ ప్రతిమలకు తుది మెరుగులు దిద్దుతున్నారు. జనగామ పట్టణం, పరిసర గ్రామాల నుంచి 30 విగ్రహాలకు ఆర్డర్ లభించిందని, విగ్రహం ధర రూ.25వేల వరకు ఉంటుందని తయారీదారులు చెబుతున్నారు.

– జనగామ, న్యూస్‌టుడే

పచ్చదనం విరిసింది.. ప్రకృతి మురిసింది

కనుచూపు మేర వరి పైరు. గుట్టకు పచ్చని రంగేసినట్లు చెట్లు. నేల నుంచి నింగి వరకు పచ్చ దనం. ఆ ప్రాంతం ఎంతో ఆహ్లాదకరంగా ఉంది. చూసేవా రికి కనువిందు చేస్తోంది. ధర్మసాగర్, వేలేరు, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల పరిధిలో విస్తరించిన ఇనుప రాతి గుట్టల ప్రకృతి రమణీయత ప్రకృతి ప్రేమికులను కట్టిపడేస్తోంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి శివారులో తీసిన సుందర చిత్రమిది.

– ఈనాడు, హనుమకొండ

EENADU eClassifieds

BIRTHDAY GREETINGS

BUSINESS SERVICES

BUSINESS OFFER

నాటుకోళ్ల పెంపకంలో మంచి అనుభవముండి శాస్త్రీయ పద్ధతిలో పెంచుతున్న నాటుకోళ్ల వ్యాపారం పట్ల ఆసక్తి కలవారు సంప్ర॥ ✆ 7993945852.

SAREES

మావద్ద కంచి, ఆరణి, ధర్మవరం, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, నారాయణపేట, అన్ని రకముల పట్టు చీరలు & బెనారస్, కలకత్తా, సూరత్ ఫ్యాన్సీ చీరలు హోల్‌సేల్‌గా లభించును. Hyd, మియాపూర్ ఆల్విన్ కాలనీ. ✆ 7396099834.

BEAUTY & PERSONAL CARE

BEAUTY PARLOUR

Maa mirrors salon Basic Beauty course only- 5000 Certification available. Address: Subedari, HNK. ✆ 9154400576, 6309415548.

WANTED

పార్ధర్‌లో పనిచేయుటకు బ్యూటిషన్స్ కావలెను. & బోటిక్ నందు పనిచేయుటకు కటింగ్ మాస్టర్ కావలెను. సంప్రదించుట 9182900152, 9963886324.

EDUCATION

Software ట్రైనింగ్- కెరీర్ గైడెన్స్+ లైవ్ ప్రాజెక్ట్+ Internship ఈ నాలుగు కలిపి ఆఫర్ చేస్తుంది. మన Lifeboat Technologies. Python, ఆండ్రాయిడ్, iOS, జెఏ ఇలా ఏదైనా మన Hanamkonda లో. Call +91 9182259795.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీ సమ్మక్క సారక్క జ్యోతిష్యాలయం గురూజీ సంజీవరాజు. భార్యాభర్తల సమస్య, ప్రేమ, పెళ్లి, ఉద్యోగం, వ్యాపారం, రియల్‌ఎస్టేట్, విదేశీయానం. కొత్త బస్టాండ్, హన్మకొండ. Ph: 9640454540

REAL ESTATE

PLOT FOR SALE

భీమారం to చింతగట్టు Main Road Facing 333 గజాల ప్లాట్ అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: సెల్: 9700721870.

JOBS

వరంగల్, ఆటోనగర్ అమరాన్ బ్యాటరీస్/ స్పేర్స్ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్ కావలెను. సంప్రఃు 9393442215, 26

ఆత్మకూర్ మండలం గుడెపాడు నర్సరీ ప్రక్కన GK Mess (మన వూరి వంటలు)లో పనిచేయుటకు అనుభవం గల వంట మనుషులు (భార్యభర్తలకు ప్రాముఖ్యత) వెంటనే కావలెను. (అన్ని రకాల వంటలు టిఫిన్‌తో). cell: 9989149799.

ప్రముఖ ఆడిట్ కంపెనీలో పనిచేయుటకు లేడి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ & ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన వేతనం ఇవ్వబడును. ✆ 8790207439.

త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/ పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 18k. ✆ 91609 00024, 96404 00073.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు॥ ఆయా, నర్సులు, వంటవారు, RMP & డ్యూల్స్ కావలెను. జీ॥ 15-40 వేలు. ఫ్రీ రూమ్ + భో॥ Hyd. 9182260297.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తెగిన రహదారి.. మరమ్మతులేవీ?

జఫర్‌గఢ్, న్యూస్‌టుడే: మండలంలోని తమ్మడపల్లి(జి)లో గత నెల 30న కురిసిన భారీ వర్షాలకు పాలకుర్తి, జఫర్‌గఢ్‌కు వచ్చే ప్రధాన రహదారి కోతకు గురైతే నేటికి బాగు చేయకపోవడంతో గ్రామస్థులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షానికి తమ్మడపల్లి(జి) నుంచి పాలకుర్తి, జఫర్‌గఢ్‌కు వెళ్లే రహదారి కోతకు గురై పంట పొలాల్లో ఇసుక మేటలు వేసింది. స్థానిక కాటమయ్య దేవాలయం నుంచి గ్రామ శివారు వరకు తారు వేయకుండా కంకరపర్చి వదిలేశారు. దీంతో పంట పొలాల నుంచి ఒక్కసారిగా వరద నీళ్లు రావడంతో ప్రధాన రహదారి మూడు చోట్ల కోతకు గురైంది. కొద్దిరోజుల పాటు రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామస్థుల ఇబ్బందులు గమనించి పంచాయతీ కార్యదర్శి తన సిబ్బందితో తాత్కాలికంగా వాహనాలు నడిచేందుకు గండ్లు పడ్డ చోట కంకరపోసి చదును చేశారు. ఇప్పటికైనా దెబ్బతిన్న రహదారులు మరమ్మతు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కోతకు గురైన తమ్మడపల్లి(జి) రహదారి

విద్యుత్తు శాఖలో బదిలీల సందడి

ములుగు, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖలో బదిలీల సందడి మొదలైంది. ఈ మేరకు ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఉత్తర్వుల్లో బదిలీలకు సంబంధించి మార్గదర్శకాలను పొందుపర్చారు. ఉత్తర్వులను పురస్కరించుకొని ఆయా జిల్లాల్లోని విద్యుత్తు డివిజనల్ ఇంజినీర్లు, సూపరింటెండెంట్ ఇంజినీర్ల పర్యవేక్షణలో బదిలీల ప్రక్రియకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. బదిలీలకు అర్హులైన వారి జాబితాను విద్యుత్తు డివిజనల్ ఇంజినీర్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. జాబితాలో ఏమైనా అభ్యంతరాలుంటే తెలిపేందుకు సెప్టెంబరు 30 వరకు అవకాశం ఇచ్చారు. బదిలీ కోరుకునే వారు అక్టోబరు 10 వరకు బదిలీ కోసం వారు కోరుకునే స్థానానికి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. బదిలీల ప్రక్రియ పూర్తయిన తర్వాత అక్టోబరు 7 వ తేదీ వరకు బదిలీ అయిన వారికి బదిలీ ఉత్తర్వులు జారీ చేయనున్నారు. బదిలీ ఉత్తర్వులు అందుకున్న వారు అక్టోబరు 9వ తేదీ లోపు ప్రస్తుత స్థానం నుంచి రిలీవ్ కావాల్సి ఉంటుంది. రిలీవ్ కావడానికి ముందు వారి ఆధీనంలో ఉన్న బాధ్యతలను పూర్తి చేయాల్సి ఉంటుంది. బదిలీల ప్రక్రియ ముగిసిన తర్వాత అక్టోబరు 8 నుంచి బదిలీలపై నిషేధం అమలులోకి వస్తుంది. బదిలీల నిషేధం కొనసాగుతున్న సమయంలో ఎవరినైనా బదిలీ చేయాలనుకుంటే ప్రత్యేక పరిస్థితులను బట్టి బదిలీ చేయనున్నారు.

బహుళ సేవల సిబ్బందితో భగీరథ పనులు

దేవరుప్పుల (జనగామ జిల్లా), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా బాధ్యత, చిన్నా చితక పనులు.. గ్రామ పంచాయతీల పరిధిలోని మల్టీ పర్పస్ (బహుళ సేవలు) కార్మికులకే అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంచినీటి సరఫరాకు భూగర్భంలో అమర్చిన పైపుల లీకేజీ, విద్యుత్ సరఫరాలో చిన్నా చితక లోపాలకు సరఫరా నిలిచిపోవడంతో ట్యాంకులు అపరిశుభ్రంగా ఉంటున్నాయని, సమర్థంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందుకు ప్రతి పల్లెలోనూ సిబ్బందిని ఒకరిని గుర్తించి నాలుగు రోజుల పాటు నిపుణులతో శిక్షణ ఇవ్వనున్నారు.

☛ ఉదయం నిపుణుల ప్రసంగాలు, వివరణ.. మధ్యాహ్నం పని అనుభవం(ప్రాక్టికల్స్) నేర్పుతారు. సురక్షితమైన తాగు నీరందించాలనే లక్ష్యంతో తర్ఫీదు ఇస్తున్నామని అధికారులు చెపుతున్నారు.

దేవరుప్పులలో పగిలిన పైపులైను మరమ్మతు చేయిస్తున్న సిబ్బంది(పాత చిత్రం)

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

జనగామ: 80085 74872
జనగామ అర్బన్:80749 20132
పాలకుర్తి: 98663 66702
స్టేషన్‌ఘన్‌పూర్: 90521 83243
జఫర్‌గడ్: 98662 50618

జనగామ, న్యూస్‌టుడే: స్థానిక మున్సిపల్ మెప్మా కార్యాలయం మడిగల ఎదురు వీధిలో వారానికో పర్యాయం కూడా మురుగు కాల్వలను శుభ్రం చేయడం లేదు. వ్యర్థాలు నిండి దుర్వాసన ప్రబలుతోంది. **- కాలనీవాసులు**

సమాధానం: పరిశీలించి, క్రమం తప్పకుండా శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటాము. **- గోపయ్య, మున్సిపల్ పారిశుద్ధ్య అధికారి**

పాలకుర్తి: మండల కేంద్రంలోని డివైడర్ల నడుమ ఉన్న చెట్ల మొక్కల మధ్య పిచ్చిమొక్కలు పెరిగాయి.

- శ్రీనివాస్, స్థానికుడు

సమాధానం: పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయిస్తాం. **- వెంకటేశ్వరచారి, పంచాయతీ కార్యదర్శి**

సంస్మరణ సభను జయప్రదం చేయాలి

జనగామ టౌన్, న్యూస్‌టుడే: జనగామకు చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు బొట్ల శ్రీనివాస్ సంస్మరణ సభ ఈ నెల నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బొట్ల శేఖర్ తెలిపారు. సంస్మరణ సభకు సంబంధించి ఆదివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి సంఘ నాయకుడి నుంచి సీపీఎంలో క్రియాశీలకంగా అనేక పదవుల్లో పని చేసిన శ్రీనివాస్ మృతి తీరనిలోటన్నారు. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ రిజిస్ట్రారుగా ఫణిదర్

కాజీపేట, న్యూస్‌టుడే: ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ రిజిస్ట్రార్‌గా ఫణిదర్ నియమితులయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ శాఖలో జరిగిన బదిలీల్లో అక్రమాలు జరిగాయనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కొందరిని మళ్లీ బదిలీలు చేసింది. అందులో భాగంగా హైదరాబాదు ఐజీ కార్యాలయం ఆడిట్ విభాగంలో పనిచేస్తున్న ఫణిధర్ వరంగల్‌కు రానున్నారు. ఆదిలాబాద్‌కు చెందిన ఈయన 1988 గ్రూపు-2 అధికారిగా ఉద్యోగంలో చేరారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాదు జిల్లాల రిజిస్ట్రారుగా చేసిన అనుభవం ఉంది. సోమవారం జిల్లా ఇన్‌ఛార్జి రిజిస్ట్రారు సుభాషిని నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు.

'ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేటుపరం'

తరిగొప్పుల, న్యూస్‌టుడే: కేంద్రంలో భాజపా అధికారం చేపట్టాక ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటుపరం అవుతున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు అన్నారు. ఆదివారం మండలంలోని పోతారంలో సీపీఎం ఆధ్వర్యంలో గ్రామశాఖ మహాసభను ప్రారంభించి పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించి, ర్యాలీ తీశారు. కార్యక్రమంలో నాయకులు భూక్య చందు, రామచంద్రం, సుంకు రాజు, యలసాని శ్రీధర్, కుమారస్వామి, కనకయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం..

బచ్చన్నపేట, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై సీపీఎం నిరంతర పోరాటం చేస్తోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య తెలిపారు. ఆదివారం బచ్చన్నపేట మండలం కేసిరెడ్డిపల్లిలో పార్టీ గ్రామ స్థాయి సమావేశం నిర్వహించి, మాట్లాడారు. కేంద్రంలో భాజపా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మికుల హక్కులను హరిస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్, నాయకులు గాల్‌రెడ్డి, లక్ష్మణ్, అనీల్, మధు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు పూర్తి స్థాయి వైద్యాధికారి

జనగామ టౌన్, న్యూస్‌టుడే: జనగామ జిల్లా వైద్యాధికారిగా డాక్టర్ రవీందర్‌గౌడ్‌కు మూడు రోజుల క్రితం పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు ఇచ్చిన విషయం విదితమే. 'జిల్లాలో వైద్యాధికారి లేరు' శీర్షికన ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన కథనంతో జనగామకు చెందిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వంగ భీమ్‌రాజ్ సీఎంవోకు ఎక్స్‌లో 'ఈనాడు' కథనం క్లిప్పింగ్‌ను జోడించి సమస్య తీవ్రతను తెలియజేశారు. ఈ సందర్భంగా వంగ్ భీమ్‌రాజ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించి, పూర్తి స్థాయి డీఎంహెచ్‌వోను నియమించడం అభినందనీయమన్నారు.

ఎక్స్‌లో సీఎంవోకు పోస్ట్ పంపిన భీమ్‌రాజ్

పనులకు సెలవు.. చెత్తాచెదారానికి నెలవు

జనగామ, న్యూస్‌టుడే: వారాంతపు సెలవు పేరిట జనగామలో ఆదివారం చెత్త తరలింపు, ఇతర పారిశుద్ధ్య పనులను చేపట్టడం లేదు. దీంతో పట్టణంలోని అనేక కూడళ్లలో చెత్త పేరుకుంటోంది. కోతుల బాధతో ఇళ్లలో చెత్తను నిల్వ ఉంచలేక, నివాసితులు, దుకాణదారులు చెత్తను రోడ్లపైన, కూడళ్లలో పోస్తున్నారు. రోడ్ల ఊడ్పు, కాల్వలను శుభ్రం చేయడం వంటివి కాకపోయినా, చెత్తను తరలించే పనులైనా చేపట్టవచ్చు నని ప్రజలు సూచిస్తున్నారు.

జనగామలో..

స్టేషన్‌ఘన్‌పూర్: రాఘవాపూర్‌లో..

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జనగామ టౌన్, న్యూస్‌టుడే: చిన్ననాడు చేసిన అల్లరి, గురువుల దండనలు.. అలనాటి జ్ఞాపకాలన్నీ నాటి పూర్వ విద్యార్థులు గుర్తు చేసుకుని సందడిగా గడిపారు. జనగామ పట్టణంలోని ప్రిస్టన్ పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. నాడు తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని రాఘవాపూర్‌లో పూర్వ విద్యార్థులు ఆదివారం సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 1995-96 లో ఏడో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఒక్కచోటుకు చేరుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శోభారాణి, రాజయ్య, భిక్షపతి, రవీందర్, విద్యార్థులు మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

అక్టోబరు 2న బహుజన బతుకమ్మ

పాలకుర్తి, న్యూస్‌టుడే: జనగామ జిల్లా పాలకుర్తి మండలం మంచుప్పులలో అక్టోబరు 2న బహుజన బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నామని బహుజన కులాల ఐక్య వేదిక మండల నాయకులు సాంబయ్య, రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అరుణోదయ సాంస్కృతిక సమైక్య గౌరవాధ్యక్షురాలు, ప్రజా గాయకురాలు విమలక్క ముఖ్య అతిథిగా రానున్నారని పేర్కొన్నారు. మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఊడ్చే యంత్రం సిద్ధం

జనగామ, న్యూస్‌టుడే: జనగామ పురపాలికకు వాహన యోగం పట్టింది. పారిశుద్ధ్య విభాగంలో వాహనాల సంఖ్య పెరుగుతోంది. 15వ ఆర్థిక సంఘం నిధులతో ఇటీవలే చెత్త సేకరణకు రూ.21 లక్షలతో మూడు ఆటోలు, రూ.10 లక్షలతో ఓ ట్రాక్టర్‌ను కొనుగోలు చేశారు. తాజాగా రూ.25.45 లక్షలతో రహదారుల ఊడ్పు యంత్రాన్ని ఖరీదు చేశారు. ట్రాక్టర్ సహా ఊడ్పు యంత్రం శనివారం మున్సిపల్ కార్యాలయానికి చేరింది. పట్టణంలో చౌరస్తా నుంచి నాలుగు వైపులా ఉన్న సుమారు 10 కి.మీ రహదారులను శుభ్రపర్చేందుకు ఈ యంత్రాన్ని వినియోగించనున్నారు.

శాకాహార అవగాహన ర్యాలీ

జనగామ టౌన్, న్యూస్‌టుడే: శాకాహారం ప్రాముఖ్యతను వివరిస్తూ జనగామలో ఆదివారం శాకాహారులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. పిరమిడ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో జనగామ, సిద్ధిపేట తదితర జిల్లాల నుంచి ధ్యానులు అధిక సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఓ వేడుకల మందిరంలో శాకాహారం ప్రాముఖ్యతపై అవగాహన సమావేశం నిర్వహించారు.

మద్యం విక్రయాలపై నిరసన

బచ్చన్నపేట, న్యూస్‌టుడే: బచ్చన్నపేట మండలం పడమటికేశ్వాపూర్‌లో గొలుసు దుకాణాల్లో మద్యం క్రయవిక్రయాలు చేపడితే ఊరుకునేది లేదని గ్రామ మహిళలు హెచ్చరించారు. ఆదివారం వారంతా ఏకమై గ్రామంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించి, మాట్లాడారు. గతంలో అమ్మొద్దని హెచ్చరించినా, యథేచ్ఛగా విక్రయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ పండగ తేదీలు ఖరారు

జనగామ టౌన్, న్యూస్‌టుడే: జనగామ పట్టణంలోని బతుకమ్మకుంట ఆవరణలో ఉన్న దుర్గాదేవి పండగను అక్టోబర్ 15, 16, 17 తేదీల్లో నిర్వహించడానికి దుర్గామాత దేవాలయ కమిటీ తీర్మానించింది. ఈ మేరకు ఆదివారం దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో అన్ని కులాలకు చెందిన ప్రతినిధుల అభిప్రాయాలు తీసుకున్న తర్వాత తేదీలు ఖరారు చేసినట్లు దేవాలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది.

భగవద్గీతతో సన్మార్గం

బచ్చన్నపేట, న్యూస్‌టుడే: యువతరానికి భగవద్గీత ధర్మమార్గమును అందిస్తోందని అందుకే ప్రతి ఒక్కరూ తప్పకుండా చదవాలని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవ సమితి ఇందూజ్ఞాన వేదిక ఉత్సవ కమిటీ సభ్యులు కొన్నె ఉపేందర్ అన్నారు. ఆదివారం బచ్చన్నపేట మండలం ఆలీంపూర్‌లో త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాలపై అవగాహన కల్పించారు. కమిటీ సభ్యులు దేవేందర్, లతా, పంచాక్షరి, లావణ్య, రాము రాజు, కవిత, శంకరయ్య పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 8008001791
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 8008014568

ఉమ్మడి జిల్లాస్థాయి కుస్తీ ఎంపిక పోటీలు

వరంగల్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: పాఠశాల క్రీడా సమాఖ్య(ఎస్‌జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో చేపట్టిన ఉమ్మడి జిల్లాస్థాయి కుస్తీ(రెజ్లింగ్) ఎంపిక పోటీలు ఆదివారం హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగాయి. అండర్-14, 17 విభాగంలో జరిగిన పోటీలకు ఉమ్మడి జిల్లాకు చెందిన 120 బాలబాలికలు హాజరయ్యారు. ప్రతిభ ఆధారంగా ఉమ్మడి జిల్లా జట్టును ఎంపిక చేస్తామని నిర్వాహకులు తెలిపారు. హనుమకొండ జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి దస్రునాయక్, తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ సంఘం కార్యదర్శి మహ్మద్ కరీం, డీఎస్ఏ కోచ్ రాజు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు రవీందర్, జ్యోతి, ముఖర్జీ, లావణ్య, సుజాత పాల్గొన్నారు.

రహదారి.. ప్రమాదకరం

బచ్చన్నపేట మండలం బండనాగారం నుంచి కట్కూర్ వెళ్లే మట్టి రహదారి వర్షానికి గోయి పడి, ప్రమాదకరంగా మారింది. ఈ దారి గుండా వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకొని తాత్కాలిక మరమ్మతు అయినా చేయాలని ఆయా గ్రామస్థులు కోరుతున్నారు.

– బచ్చన్నపేట, న్యూస్‌టుడే

డిగ్రీ కళాశాలల్లో ఫీజుల దోపిడీ

జనగామ టౌన్, న్యూస్‌టుడే: జనగామ జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు సుమ అన్నారు. స్థానికంగా ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల నుంచి అడ్మిషన్, పరీక్షల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. సంఘం నాయకులు యాకన్న రాథోడ్, అనూష, ఆర్య, మురళి, కృష్ణ తదితరులున్నారు.

ప్రతిఒక్కరికి సీపీఆర్‌పై అవగాహన అవసరం

ఎంజీఎం ఆసుపత్రి, న్యూస్‌టుడే: శ్వాస, హృదయ స్పందన ఆగిపోయినప్పుడు అత్యవసరంగా ప్రాణాలను రక్షించే ప్రక్రియపై సీపీఆర్ (కార్డియోపల్మనరీ రిసస్సిటేషన్- ఛాతి మర్ధన)పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా వరంగల్ కాకతీయ వైద్య కళాశాలలోని ఎన్ఆర్ఐ భవన్‌లో తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్, శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్ సంయుక్తంగా సీపీఆర్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సీపీఆర్‌పై కమ్యూనిటీ స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.

❐ అనంతరం మరో అతిథి, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డా.కాళీ ప్రసాదరావు మాట్లాడుతూ.. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సీపీఆర్‌పై అన్నివర్గాల ప్రజలకు అవగాహన కల్పించిన శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్ ఛైర్మన్ డా.రామాక శ్రీనివాస్‌ను అభినందించారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 7గంటల వరకు సీపీఆర్, డిఫిబ్రిలేటర్(షాకింగ్)లపై వాకర్స్, పాఠశాల, కళాశాల విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, నర్సింగ్ విద్యార్థులు, పోలీసు, సాధారణ ప్రజలకు అవగాహన కల్పించారు. సమర్థంగా సీపీఆర్ నిర్వహించిన వారికి ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.కాజీపేట వెంకటరమణ, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డా.అన్వర్‌మియా, తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వరంగల్ శాఖ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ డా.వడ్డె రవీందర్, ప్రాంతీయ సమన్వయకర్త కిషన్, కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సదానందం, నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు హాజరయ్యారు.

మాట్లాడుతున్న ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డా.కాళీ ప్రసాదరావు చిత్రంలో డీఎంహెచ్‌ఓ డా.వెంకటరమణ

బ్యాగు అప్పగింత

చిల్పూర్, న్యూస్‌టుడే: మండలంలోని వెంకటేశ్వరపల్లెలో పోగొట్టుకున్న బ్యాగును మహిళకు ఆదివారం అప్పగించారు. ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ కథనం ప్రకారం.. చిల్పూర్‌కు చెందిన సారంపల్లి రాధ ద్విచక్ర వాహనంపై చిన్న పెండ్యాల నుంచి చిల్పూర్‌కు వెళ్తుండగా వెంకటేశ్వరపల్లెలో బ్యాగు పోగొట్టుకుంది. అటుగా వెళ్తున్న గుగులోత్ నర్సింహ అనే వ్యక్తి ఫోన్, ఏటీఎంలు కార్డులు ఉన్న బ్యాగును బాధిత మహిళకు అప్పగించారు.

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం

పేదలకు హక్కుల కోసం పోరాటం

జఫర్‌గఢ్: పేదలు, కార్మికులు, కూలీల హక్కుల కోసం పోరాటం చేసి వారికి కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య అన్నారు. మండలంలోని తిమ్మాపూర్‌లో సీపీఎం శాఖ మహాసభను ఆదివారం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

స్టేషన్‌ఘన్‌పూర్: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతోందని కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి అన్నారు. మండలంలోని చాగల్లు ఉన్నత పాఠశాలలో ఆదివారం షూటింగ్ బాల్ ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో ఆరోగ్యం, చురుకుదనం పెరుగుతోందన్నారు. కార్యక్రమంలో షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా ఛైర్మన్ యుగేంధర్‌రెడ్డి, మంద రమేష్, అన్నెపు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

లింగాలఘనపురం: మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, జిల్లా అధికార ప్రతినిధి సండెన రవీందర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నర్సింహులు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆదివారం వినతిపత్రం అందించారు. సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రికి అశ్వరావుపల్లి రిజర్వాయర్ కుడికాలువ పనులు పూర్తి చేసి మండలంలోని 9 గ్రామాలకు సాగునీరు అందించాలని, మోడల్ స్కూల్ హాస్టల్ భవనం పనులు పూర్తి చేయాలన్నారు. కళ్లం వద్ద నెలకొల్పిన టెక్స్‌టైల్ పార్కు పనులు పూర్తి చేసి ఉద్యోగావకాశాలు కల్పించాలని, జనగామ నుంచి జీడికల్ వరకు రోడ్డు నిర్మించాలని వినతి పత్రం అందించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జఫర్‌గఢ్: మండలంలోని హిమ్మత్‌నగర్‌కు చెందిన సునీల్ అనారోగ్యంతో శనివారం మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. భారాస మాజీ ఎంపీటీసీ సభ్యురాలు నీలమ్మసోమిరెడ్డి, రమేశ్, యాకయ్య, శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎండిన చెట్టు కొమ్మలు తొలగించండి

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని శివునిపల్లి రెండో వార్డులో మురుగు కాలువ చుట్టూ పిచ్చి మొక్కలు పెరగడంతో గ్రామ పంచాయతీ సిబ్బంది రెండు నెలల క్రితం తొలగించారు. వాటిని రహదారి పక్కన వేయడంతో ఎండిపోయి ఉండడంతో రహదారిపై బాటసారులకు ఇబ్బందిగా మారింది. గ్రామ పంచాయతీ సిబ్బందికి సమస్యను వివరించిన పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు తెలిపారు.

భద్రకాళికి 'ఈట్-రైట్' ధ్రువపత్రం

రంగంపేట, న్యూస్‌టుడే: శ్రీభద్రకాళి దేవస్థానానికి రాష్ట్ర హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, ఎఫ్ఎస్ఎస్ఏఐ సంస్థ 'ఈట్-రైట్' ధ్రువపత్రం జారీ చేసింది. సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా దానిని ప్రదానం చేయనున్నారు. అయిదురోజుల క్రితం జిల్లా ఆహార కల్తీ నిరోధక శాఖ అధికారి భద్రకాళి ఆలయంలో తయారు చేసిన ప్రసాదాల నమూనాలు తీసుకెళ్లి, హైదరాబాద్‌లోని ప్రయోగశాలలో పరీక్షలు చేయించారు. నాణ్యతా ప్రమాణాలు బాగుండటంతో 'ఈట్- రైట్' ధ్రువపత్రం అందించారు. ఇది 2024 ఫిబ్రవరి నుంచి 2026 ఫిబ్రవరి వరకు వర్తించనుంది.

క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

భీమారం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుల్లో రాణిస్తూనే క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని కాకతీయ విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి పిలుపునిచ్చారు. కేయూ పరిధిలోని అంతర్ కళాశాలల పురుషుల రెండ్రోజుల క్రీడా పోటీలు ఆదివారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం భీమారంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో ప్రారంభం అయ్యాయి. రిజిస్ట్రార్ పి.మల్లారెడ్డి జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల పరిధిలోని 34 కళాశాలల నుంచి 800 మంది క్రీడాకారులు హాజరయ్యారు. టేబుల్ టెన్నిస్, షటిల్, బ్యాడ్మింటన్, చెస్, పుట్ బాల్, బాస్కెట్ బాల్, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు. ప్రొఫెసర్ వై.వెంకయ్య, కిట్స్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.అశోక్‌రెడ్డి, ఫిజికల్ ఎడ్యుక